ప్రభాత
తెలుగు దినపత్రిక
జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
26-11-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 80| పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# ఢిల్లీకి చేరిన మహా పంచాయితీ

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మహాయూతి నియోజక వర్గ సమావేశాల పర్వం కొనసాగుతోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో ఒక ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చనే వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెబుతున్నా అధికారికంగా మాత్రం ఇంకా వెల్లడి కాలేదు.

2 లో



# యూపీలో కొనసాగుతున్న టెన్షన్

ఉత్తర ప్రదేశ్ లో ఆదివారం నాడు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంభానాలోని షాహి జామా మసీదు సమీపంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులపై 5 వేల మంది నిరసనకారులు రాళ్ళ దాడికి పాల్పడ్డారు. అధికారులపైకి కాల్పులు జరిపిన దుండగులు.. ప్రభుత్వ వాహనాలకు నిప్పంటించారు. క్రమంగా అల్లర్లు తీవ్రమవుతుండడంతో.. ఆ ప్రాంతానికి భద్రతా బలగాలు భారీ ఎత్తున చేరుకుంటున్నాయి.

2 లో

# ప్రభుత్వం కసరత్తు..!

## తెలంగాణ రూ. 4 వేల పెన్షన్‌కు ముహూర్తం ఖరారు



...మిగతాది 2 లో

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణాల్లో ఆరు గ్యారంటీలు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉచిత బస్సు మొదలు రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపు వరకు ఇలా ప్రజలను ఆకట్టుకునే పథకాలతో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది. మరీ ముఖ్యంగా ఆసర పింఛన్ల పెంపునకు సంబంధించి ప్రజలు బాగా అట్రాక్ట్ అయ్యారని చెప్పొచ్చు. ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు, సిలిండర్‌పై సబ్సిడీ వంటి గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసింది. అయితే తాజాగా మరో రెండు పథకాలను అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**జయభేరి, హైదరాబాద్ :**
ఆసరా పింఛన్ పెంపుతో పాటు రైతు భరోసాపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోన్న నేపథ్యంలో ఇంకా పింఛన్ల పెంపు లేకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. ఎన్యూమరేట ర్లను ప్రజలు పింఛన్ విషయమై ప్రస్తావిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ అందింది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అంశం కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారే అవకాశాలు ఉన్నట్లు భావిస్తోం దని సమాచారం. ఇందులో భాగంగానే రూ. 2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 4వేలకు, దివ్యాంగులకు రూ. 4 వేలుగా ఉన్న పెన్షన్‌ను రూ. 6 వేలకే పెంచేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఎన్నికల్లోపే పింఛన్ పెంపుతో పాటు, రైతు భరోసా పథకాలను అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వృద్ధాప్య పింఛన్‌తో పాటు బీడీ కార్మికులకు పింఛన్ పెంచడం, రైతు భరోసా అందించడంతో అటు మహిళలు, ఇటు రైతుల నుంచి తమకు పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని కాంగ్రెస్ పెద్దలు లెక్కలు వేసుకుంటున్నారు. రైతు భరోసాకు సంబంధించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్ని ఎకరాల వరకు భరోసా ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం సభలో అభిప్రాయాన్ని సేకరించాలని భావిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అన్ని జిల్లాల్లో పర్యటించి, రైతులు, రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన విషయం తెలిసిందే. ఈ వివరాలతో పాటు అసెంబ్లీలో రాజకీయ పార్టీల అభిప్రాయాల ను తీసుకున్న తర్వాత ఈ పథకానికి సంబంధించి విధివిధానాలను ప్రకటించాలని చూస్తోంది.



# ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు, పవన్

**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 25:**
మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ సాధించిన సంచలన విజయానికి కారణాలేమిటన్నదానిపై అందరూ రకరకాలుగా విశ్లేషిస్తున్నారు.అందరూ ఓ కారణం చెబుతున్నారు. అదేమిటంటే ఎన్డీఏ నేతల ప్రచారం. మహారాష్ట్రతో సంబంధం లేకపోయినప్పటికీ పవన్ కల్యాణ్ లాంటి ఎన్డీఏ నేతలు ప్రచారం చేశారు.చంద్రబాబు రెండు రోజుల ప్రచారం ఆయన సోదరుడి మరణం కారణంగా రద్దు అయింది. కానీ ప్రచారానికి మాత్రం సిద్ధమయ్యారు. ఇలా కలసికట్టుగా ప్రచారం చేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని ఇక ముందు ఇదే ట్రెండ్ కొనసాగించాలని ఎన్డీఏ కూటమి నిర్ణయించే అవకాశం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పటికప్పుడు స్వీప్ చేస్తున్న బీజేపీ అసెంబ్లీ ఎన్నికల దగ్గరకు వచ్చే సరికి పూర్తిగా వెనుకబడిపోతోంది. గత మూడు సార్లు అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీనే విజయం సాధించింది.ఈ క్రమంలో ఈ సారి

...మిగతాది 2 లో

# భూకేటాయింపులను రద్దు చేసిన సుప్రీం కోర్టు



**జయభేరి, న్యూఢిల్లీ :**
తెలంగాణలో ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, బ్యూరోక్రాట్లకు ఇళ్ల స్థలాల కోసం భూ కేటాయింపులను సుప్రీం కోర్టు సోమవారం రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ఇప్పటికే చేసిన అన్ని భూ కేటాయింపులను రద్దు చేయడంతో పాటు డబ్బులు చెల్లించిన వారికి తిరిగి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్బిఐ, రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులకు ఇంటి స్థలాలను కేటాయిస్తూ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్కు చెందిన సామాజిక కార్యకర్త చెలికాని రావు న్యాయపోరాటం చేస్తున్నారు. జర్నలిట్టులు, ప్రజాప్రతినిధులు, బ్యూరోక్రాట్లు, ఐఏఎస్,ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులకు పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల కేటాయింపు అధికార దుర్వినియోగమేనని, జీవో నంబర్ 243 జారీ చేయడాన్ని పిటిషనర్ సవాలు చేశారు. ప్రభుత్వ వ్యవస్థల్లో భాగమైన జ్యూడిషియల్, బ్యూరోక్రాట్స్, పొలిటిషియన్ల్కు ఇళ్ల స్థలాలను కేటాయించడం సరికాదని వాదించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ 2008లో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు 400 గజాల నుంచి 100 గజాల ప్లాట్లు, జర్నలిస్టులకు 300గజాలు, ఆలిండియా సర్వీస్ అధికారులకు 500గజాలు కేటాయించడాన్ని పిటిషనర్ తప్పు పట్టారు. సుదీర్ఘ కాలం పాటు ఈ వ్యవహారంపై కోర్టులో విచారణ జరిగింది. కొద్ది నెలల క్రితమే జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించింది. తాజాగా భూ కేటాయింపులను సుప్రీం కోర్టు రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. సుప్రీం తీర్పుతో ఆయా సొసైటీలకు కేటాయించిన భూములన్నీ రద్దు కానున్నాయి.

# రైతులతో పెట్టుకున్న రేవంత్ కు బుద్ధి చెప్పాలి



**జయభేరి, మహబూబాబాద్ :**
లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ఇతర పార్టీ నేతలు పాల్గోన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ 14 ఏళ్ల కిందట ఇదే మనుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైంది. మళ్లీ అదే మనుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ

...మిగతాది 2 లో




2 లో

# ఆసుపత్రి అంటే భయం కాదు.. భరోసా

- ఫ్యామిలీ కార్డుతో మెడికోవర్ ఆ భరోసా ఇస్తుండటం గొప్ప విషయం నాకు పునర్జన్మ ఇచ్చింది ఈ డాక్టరే
- మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డును ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

# అదానీకి సీఎం రివర్స్ పంచ్

## ఆ రూ.100 కోట్లు వద్దే వద్దంటూ ప్రకటన



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 25:**
ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీకి తెలంగాణ సర్కార్ భారీ షాకిచ్చింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదాని గ్రూప్ ప్రకటించిన రూ. 100 కోట్ల విరాళాన్ని వెనక్కి పంపినట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కొన్ని రోజులుగా అదానీ అంశంపై రాజకీయ దుమారం రేగుతుందని, అదానీ గ్రూప్ వివాదానికి తెలంగాణకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తెలంగాణలో నైపుణ్యతను పెంచేందుకు ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీకి అదానీ అందజేసిన 100 కోట్ల విరాళాన్ని, తాము స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.అనవసర వివాదాలలో తెలంగాణను లాగ వద్దని, మీడియా కూడా ఈ విషయాన్ని గమనించాలని రేవంత్ రెడ్డి సూచించారు. పెట్టుబడులకు సంబంధించి

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## భయం కాదు.. భరోసా

12 ఏళ్ల క్రితం నాకు హార్ట్ ఎటాక్ వచ్చి కుప్పకూలితే కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ ఆసుపత్రి డాక్టర్ నేను బతకడం కష్టమని చెప్పారు. కానీ ఇక్కడున్న డాక్టర్ శరత్ నాకు ప్రాణం పోశారు. మళ్లీ పునర్జన్మ ఇచ్చారు. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. హైదరాబాద్ లోని సైబర్ గేట్ వద్దనున్న మెడికోవర్ ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి ఆసుపత్రి యాజమాన్యం నూతనంగా ప్రవేశపెట్టిన మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు, ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్, హరిక్రిష్ణ, బుల్లితెర హీరో శ్రీరాం హాజరయ్యారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. యూరప్ లో పాపులర్ ఆసుపత్రి మెడికోవర్. నాకు మెడికోవర్ ఆసుపత్రి డాక్టర్ శరత్ రెడ్డితో సన్నిహిత సంబంధముంది. నేను ఆయన పేషెంట్ నే. ఈరోజు మీ ముందు నేను మాట్లాడుతున్నానంటే దానికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహు కారణం. 2012లో కరీంనగర్ లో ర్యాలీ చేస్తుంటే హార్ట్ స్ట్రోక్ వచ్చింది. ఆసుపత్రికి తీసుకొస్తే మీ అబ్బాయి బతకడం కష్టం, ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు మా అమ్మకు చెప్పారు. అప్పుడు మా సిస్టర్ డాక్టర్ సౌమ్య డాక్టర్ శరత్ కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాహుతో మాట్లాడారు. 3, 4 గంటలపాటు కష్టపడి నన్ను బతికించారు. ఇది నాకు పునర్జన్మ. దీనికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహుయే. మెడికోవర్ ఆసుపత్రి వైద్యుల సేవల భేష్. భారత్ లోని 16 నగరాల్లో 23 ఆసుపత్రులున్నయ్. 1200 మంది డాక్టర్లు, 13 వేల మంది ఉద్యోగులున్న ఈ ఆసుపత్రిలో కోటి మందికిపైగా రోగులకు ఇప్పటి వరకు వైద్య సేవలందించడం గొప్ప విషయం. దురదృష్టమేందంటే చాలా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నరు. ఎందుకంటే ఆసుపత్రి బిల్లులు భరించలేనంతగా ఉన్నాయి. తొలుత ఆసుపత్రిలో చేరినప్పుడు ట్రీట్ మెంట్ కు ఎంత ఖర్చయితదని చెబుతారో, డిశ్చార్జ్ అయ్యే నాటికి అంతకు ఐదారు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారు. తొలుత రూ.3 లక్షల ఖర్చయతదని చెప్పి, ఇప్పుడు 16 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. నెల జీతంపై బతికే నేను అంత కట్టలేను. మా అమ్మను డిశ్చార్జ్ చేయించండి. ఆసుపత్రి అంటే భరోసా కల్పించేలా మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు ను మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రవేశపెట్టడం గొప్ప విషయం. ఈ కార్డు తీసుకున్న కుటుంబ సభ్యులందరికీ 15 నుండి 50 శాతం వరకు ఆసుపత్రి బిల్లులో డిస్కౌంట్ ఇస్తుండటం శుభపరిణామం. ఆసుపత్రికి భారమైనప్పటికీ రోగులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నా. ఆసుపత్రి సీఎండీ, డైరెక్టర్ డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుండి వచ్చిన బండి సంజయ్ కష్టపడి పైకొచ్చిన నాయకుడు. మాస్ లీడర్. అన్నింటికంటే గొప్ప మానవతావాది. మా ఆసుపత్రిలో చాలా మంది పేషెంట్లకు తనే మొత్తం బిల్లు చెల్లించి వైద్యం చేయించారు. ఎంతో మందికి సాయం చేసే వ్యక్తి. తన దగ్గరకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఏదో రకంగా సాయపడాలనే తపన కలిగిన వ్యక్తి బండి సంజయ్. ఆయన చేతుల మీదుగా 'మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు ను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది.

## అదానీకి సీఎం రివర్స్ పంచ్

ఏ సంస్థల కైనా రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, అదానీ నుండి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు ప్రచారం చేయడం తగదన్నారు. అలాగే బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పైరవీలు చేయడం మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ లకే సాధ్యమని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను తాము తెచ్చుకునేందుకు ఢిల్లీ పర్యటన చేస్తే, ప్రతి దానిని రాజకీయం చేయడం తగదన్నారు. అలాగే తనపై నమోదైన కేసుల నుండి తప్పించుకునేందుకు కేటీఆర్ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని, పదేళ్లు రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిన విషయాన్ని బీఆర్ఎస్ ముందుగా గుర్తించాలన్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ లో జరిగిన ఎన్నికలలో వచ్చిన ఫలితాలు చూస్తే ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు తిరస్కరించినట్లే భావించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులను రాబట్టేందుకు ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంటుందని, నేను ఢిల్లీకి వెళ్తుంటే మీరు పడే బాధలు చూసైనా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోష పడతారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఏదైనా ఒక ఒప్పందాన్ని సమస్త ద్వారా కుదుర్చుకుంటే, దానిని రద్దు చేసేందుకు న్యాయపైన సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని, పెట్టుబడులు వస్తే రావడం లేదంటూ చెప్పేది కూడా బీఆర్ఎస్ నేతలేనన్నారు. అదానీతో టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాల్సివస్తే, మాజీ సీఎం కేసీఆర్ పై కేసులు కూడా నమోదు చేయాల్సిన పరిస్థితి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పవర్ ప్లాంట్స్ నిర్మాణ పనులు అదానీకే ఇచ్చారని, జైలుకు పోయి వస్తే సింపతి వస్తుందనుకుంటే ఆల్రెడీ, కవిత జైలుకు వెళ్లి వచ్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తించాలన్నారు. ప్రస్తుతం ఆ ఛాన్స్ కేటీఆర్ కు లేకపోవడంతో నిరాశకు గురైనట్లుగా తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, అదానికి ఎన్నో ప్రాజెక్టులు అందించింది కేసీఆర్ కాదా అంటూ ప్రశ్నించారు. అదానీకి ప్రాజెక్టులు ఇచ్చినందుకు కెసిఆర్ ను ప్రాసిక్యూట్ చేయాలా అంటూ ప్రశ్నించి, తాను అదానీ నుండి విరాళాన్ని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి ఇచ్చిన విషయాన్ని కూడా బీఆర్ఎస్ తప్పు పట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు, పవన్

అయినా ఆ పార్టీని ఓడించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సారి బిన్నమైన పోల్ స్ట్రాటజీని అనుసరించాలని ఎన్డీఏ కూటమి ప్లాన్ చేసుకునే అవకాశం ఉంది. కేజ్రీవాల్ తనను అరెస్టు చేశారని సానుభూతి కోసం రాజకీయాలు చేస్తున్నారు. దాన్ని తిప్పికొట్టే వ్యూహంతో బీజేపీ ముందుకు వెళ్లే అవకాశం ఉంది. ఢిల్లీలో ఉండేవారంతా ఇతర రాష్ట్రాలకు చెందినవారే. ఉపాధి కోసం వచ్చి స్థిరపడిన వారు ఉంటారు. ఉత్తరాదిలో ఉంటుంది కాబట్టి ఉత్తరాది ప్రజలు ఎక్కువగా వస్తారు. దక్షిణాది వారు కాస్త తక్కువగా ఉంటారు. అయితే వారు గెలుపోటముల్ని ప్రభావితం చేసేంత స్థాయిలోనే ఉంటారని అంచనా వేస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు ఉంటారు. వీరందర్నీ ఈ సారి ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీ వైపు మళ్లించేలా పవన్ తో పాటు చంద్రబాబుతోనూ ప్రచారం చేయించుకునే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ కూటమి ఎప్పుడూ లేనంత బలంగా కనిపిస్తోంది. బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ ఉన్నప్పుడు మిత్ర పక్షాలకు పెద్దగా ప్రాధాన్యత ఉండేది కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. బీజేపీ మిత్రపక్షాలపై ఆదారపడింది. అలాగని మిత్రపక్షాలు బెట్టు చేయడం లేదు. కలసిపోయి పని చేస్తున్నాయి. ప్రచారం కూడా ఒకరికొకరు చేసుకుంటున్నారు. అందుకే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ట్రెండ్ కొనసాగించి చంద్రబాబు, పవన్ లతో ప్రచారం చేయించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రేవంత్ కు బుద్ధి చెప్పాలి

భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైంది. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలి. అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడ బిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రి కి సమయం లేదు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతున్నారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మనుకోటలో ధర్నా చేస్తామంటే...లగచర్లలో జరిగిన సంఘటన కు మనుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ గారు ప్రశ్నించారు. కొండగల్ రైతుల కోసం ఒక్క మనుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. ఎవనీ కోసం ఫార్మా విలేజ్. తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేస్తలేదని అన్నారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి.

# కాంగ్రెస్ కోలుకొనేది ఎలా..

**మహారాష్ట్ర ఎన్నికల చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. ఈవీఎంల డేటా వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. జైరాం ప్రకటనతో పాటు మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణాలేవైనా కావొచ్చు కానీ.. ఆ ఓటమికి ప్రధానంగా ఐదుగురు నేతలే కారణమంటున్నారు పార్టీ వర్గాలు.**



లోక్‌సభలో అద్భుతమైన పనితీరు కనబరిచిన తర్వాత గెలుపు బాధ్యతను ఈ ఐదుగురు కాంగ్రెస్ నేతల భుజస్కంధాలపై వేసుకున్నారు. అయితే దానిని విజయవంతం చేయడంలో ఈ నేతలు విఫలమయ్యారని చెబుతున్నారు. మొదటిగా వినిపిస్తున్న పేరు కేసీ వేణుగోపాల్. కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. అధ్యక్షులు తర్వాత కాంగ్రెస్‌లో ఈ పదవి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. హర్యానాలో ఓటమి తర్వాత కేసీ వేణుగోపాల్ స్వయంగా మహారాష్ట్రకు డిప్యుటేషన్‌పై వచ్చారు. అతను ఇక్కడ పెద్ద నాయకుల సైన్యాన్ని రంగంలోకి దించారు. కానీ అవన్నీ ఇక్కడ ఫలించలేదు. కూటమి పార్టీలతో సమన్వయం చేయాల్సిన బాధ్యత కేసీ వేణుగోపాల్‌దే. అయినా సీట్ల పంపకం నుంచి ఓటింగ్ వరకు కాంగ్రెస్‌లో సమన్వయం కొరవడింది. సీట్ల పంపకాల సమయంలో నానా పటోలే, సంజయ్ రౌత్ మధ్య పోరు చర్చనీయాంశమైంది. ఎన్నికల సందర్భంగా మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే షోలాపూర్ సౌత్ స్థానంలో శివసేన (యుబిటి) స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా బహిరంగంగా ప్రకటించుకున్నారు. ఈ డ్యామేజ్‌ను కేసీ వేణుగోపాల్ కంట్రోల్ చేయలేకపోయారు. అలాగే షిండేపై ఎలాంటి చర్య తీసుకోలేదన్న అపవాదు మూటకట్టుకున్నారు. సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణితి షిండే ప్రస్తుతం షోలాపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేరళకు చెందిన శక్తివంతమైన నేత రమేష్ చెన్నితాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. వ్యూహం సిద్ధం చేయడం, సమన్వయం చేయడం, క్యాడర్‌ను బలోపేతం చేయడం ఇన్‌ఛార్జ్‌ల పని. ఈ

**మహారాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ 102 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఆ పార్టీకి చెందిన 86 మంది అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. పర్సంటేజీలో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థులు 16 శాతం మాత్రమే గెలవగలరు. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ హేమా హేమీ నేతలు ఎన్నికల్లో ఓడిపోయారు. కొల్హాపూర్ నార్త్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల మధ్య నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధుసూదన్ మిస్త్రీ ఏ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితి గురించి అతనికి తెలియదా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మధుసూదన్ మిస్త్రీ గతంలో పలు రాష్ట్రాల్లో స్క్రీనింగ్ కమిటీలకు అధిపతిగా ఉన్నారు.**


మూడు పనులను చెన్నితలా సరిగ్గా చేయలేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. విదర్భ కాంగ్రెస్‌కు బలమైన కోటగా పరిగణిస్తారు. అక్కడ కూడా పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ముంబై, ఉత్తర మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ వెనుకబడింది. ముంబైలో చెన్నితాల స్థిరంగా ఉన్నారు. కానీ సరైన ఇన్‌పుట్‌లను సమన్వయం చేయడంలో, సేకరించడంలో విఫలమయ్యారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కోసం ప్రధాన పోటీదారు. పటోల్ కూడా చాలాసార్లు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. సీట్ల పంపకం, టిక్కెట్ల ఎంపికలో పటోలే మంచి పని చేసినా ఫలితాలు ఇవ్వడంలో పటోలే విఫలమయ్యారని తేలింది. పటోలే స్వస్థలమైన భండార్‌గోడియాలో, కాంగ్రెస్ ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఒకదానిని మాత్రమే గెలుచుకోగలిగింది. పటోలే తన సొంత నియోజకవర్గంలో 208 ఓట్లతో గెలుపొందారు. ఇదొక్కటే కాదు, పటోల్ కంచుకోట అయిన నాగ్‌పూర్‌లో కూడా కాంగ్రెస్ ఇరుక్కుపోయింది. ఇక్కడ 6 స్థానాలకు గానూ కాంగ్రెస్ కేవలం 2 మాత్రమే గెలుచుకుంది. నానా పటోలే మొత్తం ఎన్నికలలో సుమారు 55 ర్యాలీలలో ప్రసంగించారు, అయితే కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. మధుసూదన్ మిస్త్రీ మహారాష్ట్రలో టిక్కెట్ల పంపిణీ, స్క్రీనింగ్‌కు బాధ్యత వహించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ 102 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఆ పార్టీకి చెందిన 86 మంది అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. పర్సంటేజీలో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థులు 16 శాతం మాత్రమే గెలవగలరు. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ హేమా హేమీ నేతలు ఎన్నికల్లో ఓడిపోయారు. కొల్హాపూర్ నార్త్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల మధ్య నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధుసూదన్ మిస్త్రీ ఏ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితి గురించి అతనికి తెలియదా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మధుసూదన్ మిస్త్రీ గతంలో పలు రాష్ట్రాల్లో స్క్రీనింగ్ కమిటీలకు అధిపతిగా ఉన్నారు. అయితే ఆ రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. సునీల్ కానుగోలు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త. బీజేపీ వ్యూహాన్ని అర్థం చేసుకుని కాంగ్రెస్‌కు వ్యూహం సిద్ధం చేయడమే కానుగోలు బాధ్యత. మహారాష్ట్రలో బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని కానుగోలు బృందం అర్థం చేసుకోలేకపోయింది. ఈసారి మధ్యప్రదేశ్ తరహాలో మహారాష్ట్రలోనూ బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఆ పార్టీ చేసిన ఈ వ్యూహం ఫలించి, ఇరుక్కుపోయిన సీట్లను కూడా బీజేపీ గెలుచుకుంది. హర్యానాలో ఓటమి తర్వాత సమీక్ష గురించి మాట్లాడిన కాంగ్రెస్, మహారాష్ట్రలో నెల రోజుల్లోనే కుప్పకూలింది. ఓటమిపై కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తొలుత ప్రచారానికి దూరంగా ఉన్నారు. చివరికి, పెద్ద నాయకులు ఖచ్చితంగా తమ బలాన్ని ప్రయోగించారు. కానీ ప్రయోజనం లేదు. కాంగ్రెస్ పెద్ద నాయకులు మహారాష్ట్ర ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేయడం గానీ, వ్యూహాలు పన్నేందుకు మహారాష్ట్రలో ఉండడం గానీ కనిపించలేదు. దీనికి విరుద్ధంగా, అమిత్ షా స్వయంగా మహారాష్ట్రలో బిజెపి వైపు నుండి రాజకీయ చదరంగం ఆడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## ఢిల్లీకి చేరిన మహా పంచాయితీ



✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 25:

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మహాయూతి నియోజక వర్గ సమావేశాల పర్వం కొనసాగుతోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో ఒక ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చనే వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెబుతున్నా అధికారికంగా మాత్రం ఇంకా వెల్లడి కాలేదు. ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి మహాయుతిలో అజిత్ వర్గానికి ఎలాంటి అభ్యంతరం లేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఫడ్నవీస్ సీఎం అయితే, ఏకనాథ్ షిండే, అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులు కావచ్చు. అంటే ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు. కూటమి పాత ఫార్ములాను అమలు చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. షిండేకు డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వంటి భారీ శాఖలు ఇవ్వవచ్చు. అలాగే తమ పార్టీ కోటా నుంచి 10 లేదా 12 మంది మంత్రులు కావాలంటున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అజిత్ పవార్‌కు డిప్యూటీ సీఎంతో పాటు ఆర్థిక శాఖ కూడా దక్కవచ్చని సమాచారం. దీంతోపాటు దాదాపు 10 మంత్రి పదవులు కూడా ఆయన పార్టీ ఖాతాలోకి రావచ్చు. ఇది కాకుండా బీజేపీ కోటా నుండి 20 లేదా 22 మంది మంత్రులను చేయవచ్చు. అయితే సీఎం షిండే లాడ్లీ బెహన్ స్కీమ్ తీసుకొచ్చి రెండున్నరేళ్లు మంచి పని చేశారని, అందుకే మొదట్లో ఆయనకు మరోసారి సీఎం పదవి దక్కాలని షిండే శివసేన కోరుతోంది. మరోవైపు, ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ తమ తమ పార్టీల నాయకులుగా ఎన్నికయ్యారు. దీని తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వంతో మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నేతల సమావేశం ఉంటుంది. సీఎం పేరును ఖరారు చేస్తారని తెలుస్తోంది. అయితే ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అవుతారన్న సమాచారం బలంగా వినిపిస్తోంది. అయితే సీఎం పదవిని ఆశిస్తున్న ముగ్గురు నేతల వాదన ఎలా ఉందో చూద్దాం.. తాము ఈ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించామని దేవేంద్ర ఫడ్నవీస్ అంటున్నారు. అంతేగాకుండా, కూటమి కోసమే తాను డిప్యూటీ సీఎంగా పని చేశానని ఆయన చెప్పుకుంటున్నారు. అంతేగాకుండా ప్రధాని నరేంద్ర మోదీపై ఉన్న నమ్మకంతోనే కూటమికి భారీ విజయం దక్కిందని ఫడ్నవీస్ వాదిస్తున్నారు. ఇక ఏక్‌నాథ్ షిండే మళ్లీ ముఖ్యమంత్రి సీటును ఆశిస్తున్నారు. తన రెండున్నరేళ్ల పాలనకు ఈ ఎన్నికల్లో జనామోదం లభించిందని ఆయన అంటున్నారు. అంతేగాదు, బీజేపీ కోసం తాను శివసేనను చీల్చినట్లు గుర్తుచేస్తున్నారు. అలాగే, అజిత్ పవార్‌ను నమ్మకోవద్దంటూ షిండే సలహా ఇస్తున్నారు. ఫడ్నవీస్, షిండేకి తగ్గకుండా NCP నేత అజిత్ పవార్ కూడా సీఎం రేసులో ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఆయన పార్టీ నేతలు ఈ పాయింట్‌ను వినిపిస్తున్నారు. CM కావాలని ఎవరు మాత్రం కోరుకోరు అంటూ అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ అంటున్నారు. మరోవైపు అజిత్ పవార్ అన్ని వర్గాల కోసం పనిచేశారని ఆ పార్టీ నేత ధీరజ్ శర్మ చెబుతున్నారు. ఆయన ఇంకో అడుగు ముందుకేసి, సీనియారిటీ ప్రకారం అజిత్ పవార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మహాయుతికి చెందిన నాయకులు ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌లు ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ప్రభుత్వ ఏర్పాటుపై చర్చిస్తారని సమాచారం. కాగా, నిన్న ముంబైలో శివసేన షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు. ఇందులో పార్టీ శాసనసభా పక్ష నేతగా ఏకనాథ్ షిండే పేరును ఉదయ్ సమంత్ సమర్పించగా, అది ఏకగ్రీవంగా ఆమోదించారు. శివసేన నేతలు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏక్నాథ్ షిండేకు తన పార్టీ నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారాన్ని ఇచ్చారు. ఎన్సీపీ కూడా పార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా అజిత్ పవార్‌ను ఎన్నుకుంది. సీఎం పదవి కోసం పోటీ జరుగుతున్న మహారాష్ట్రలోని మహాయుతి కూటమిలో బలాబలాలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ఫడ్నవీస్ నేతృత్వంలో పోరాడిన బీజేపీకి 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఇక శివసేన షిండే పార్టీకి 57 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. మరోవైపు అజిత్ పవార్ నేతృత్వంలోని NCP తరపున 41 మంది ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచారు.



## యూపీలో కొనసాగుతున్న టెన్షన్

✍ జయభేరి, లక్నో, నవంబర్ 25:

ఉత్తర ప్రదేశ్ లో ఆదివారం నాడు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంభానాలోని షాహి జామా మసీదు సమీపంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులపై 5 వేల మంది నిరసనకారులు రాళ్ళ దాడికి పాల్పడ్డారు. అధికారులపైకి కాల్పులు జరిపిన దుండగులు.. ప్రభుత్వ వాహనాలకు నిప్పంటించారు. క్రమంగా అల్లర్లు తీవ్రమవుతుండడంతో.. ఆ ప్రాంతానికి భద్రతా బలగాలు భారీ ఎత్తున చేరుకుంటున్నాయి. జిల్లా పోలీసులతో పాటు సరిహద్దు జిల్లాల నుంచి బలగాల్ని రప్పిస్తున్నారు. సంభాల్ లోని షాహీ జామా మసీద్.. గతంలో శ్రీ హరిహర్ దేవాలయమని.. 1529లో బాబార్ దేబవాలయ గోడల్ని కూలగొట్టి మసీదుగా మార్చారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికీ అక్కడ ఆలయ ఆనవాళ్లు ఉన్నాయని, వాటి గోడల పైనే మసీదును నిర్మించారని అక్కడి హిందువుల వాదన. ఈ విషయమై తరాలుగా అక్కడ నిరసనలు జరుగుతున్నాయి. కాగా.. ఈ విషయమై చందౌసీలోని సివిల్ సీనియర్ డివిజన్ కోర్టులో నవంబర్ 19న ఒ పిటీషన్ దాఖలైంది. స్థానిక కేలా దేవి ఆలయ కమిటీ సభ్యురాలు.. ఈ మసీదును ఆలయం పై నిర్మించారని.. ఇది హిందువుల ఆస్తి అంటూ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ ను స్వీకరించిన కోర్టు.. సంబాల్ లోని సాహి జామా మసీద్ ను ఫోటో, వీడియో సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసింది. న్యాయస్థానం ఆదేశాలతో ప్రభుత్వ సర్వే బృందం, పోలీస్ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. సర్వే ప్రారంభించిన రెండు గంటల తర్వాత మసీదు పోగైన వేలాది మంది నిరసనకారులు సర్వేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడ సర్వే చేయడానికి వీలు లేదంటూ అధికారులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. సర్వే ప్రారంభమైన రెండు గంటల తర్వాత ఈ దాడికి దిగారు. ఈ దాడిలో ఇద్దరు అధికారలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసు వాహనాలకు నిప్పంటించిన నిరసనకారులు.. సర్వే బృందాన్ని అడ్డుకున్నారు. ఈ ప్రాంతం శాంతిభద్రతల పరంగా సున్నితమైంది కావడంతో.. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అయినా.. వెనక్కి తగ్గని నిరసనకారులు భద్రతా బలగాలపై తీవ్ర స్థాయిలో దాడులకు దిగారు. గుంపులోని వ్యక్తులు పోలీస్ బృందాలపై కాల్పులకు సైతం పాల్పడ్డారు. దాంతో.. నిరసన కారుల్ని అదుపు చేసేందుకు స్థానిక పోలీసులతో పాటు రాపిడ్ రెస్పాన్స్ బృందాలు సంఘటన స్థలానికి చేర్చారు. నిరసనకారులపై బాష్పవాయు గోళాల్ని ప్రయోగించిన పోలీసులు.. లాఠీ ఛార్జ్ చేసి పరిస్థితుల్ని అదుపులోకి తీసుకువచ్చాయి. తాజా గొడవల్లో దాదాపు 5,000 మంది పాల్గొనట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. అల్లర్లు జరిగిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన పోలీసులు.. అక్కడ మతపరమైన అల్లర్లు మరింత రేకెత్తించే అవకాశం ఉందని ఇంటిలిజెంట్ వర్గాల హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. సర్వేను అడ్డుగా పెట్టుకుని సంఘ వ్యతిరేక శక్తులు చెలరేగిపోకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంభాల్ ఎస్పీ కృష్ణ కుమార్ వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన యూపీ పోలీసులు.. నిరసనకానుల ప్రతీ కదలికను గమనించేందుకు డ్రోన్ కెమెరాల్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసు కోర్టు పరిధిలో ఉందన్న జిల్లా పోలీస్ యంత్రాంగం.. న్యాయమూర్తి ఆదేశాలతోనే సర్వే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించవద్దని సూచిస్తున్నారు.

# విద్యార్థులు సైంటిస్టులుగా ఎదిగే అవకాశం









- చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన)ని ప్రారంభించిన కార్పోరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటదని ఇట్లాంటి సైన్స్ ఫెయిర్ల ద్వారా పిల్లలు సొంతంగా ఆలోచించే అవకాశం కలుగుతుందని తెలుపుతూ మునుముందు విద్యార్థులు సైంటిస్టులుగా ఎదిగే అవకాశం ఉంటుందని కొనియాడారు. NGO అగస్త్య వారు పిల్లలకి ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయుటకు తోడ్పడిన వారిని కార్పొరేటర్ గీత ప్రవీణ్ వారని ఎంతో అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, మహమ్మద్, చేర్యాల శ్రీనివాస్, అశోక్ చారి, MD షఫీ, శ్యామ్, NGO అగస్త్య మెంబర్స్ వికాస్, మొదలగు వారు పాల్గొన్నారు.




## అభివృద్దే లక్ష్యంగా.. బిఎల్ఆర్

**జయభేరి, ఉప్పల్ :**

నిబద్ధత కలిగిన నాయకుడే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తాడు. నటించే వాడైతే అధికారాన్ని అడ్డం పెట్టుకొని అందినకాడికి దండుకుని రాజకీయాల్లో రంగులు మారుస్తారు. మాటలతో కోటలు కట్టే ఎంతో మంది నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు... కానీ లక్ష్మారెడ్డి దానికి పూర్తిగా విరుద్ధం.. నిత్యం నియోజక వర్గంలో తిరుగుతూ ప్రజల బాగోగులు చూస్తూ ప్రజల వద్దకే పాలన అనే నినాదాన్ని నిజం చేసిన గొప్ప నాయకుడు తను.. కానీ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని కంటి మీద కునుకు లేకుండా కష్టపడి మెరుగులు తీసుకొచ్చాడు. నియోజక వర్గంలో ఏ పని ఆగిపోయిన దగ్గరుండి చూసుకుంటూ పని పూర్తి అయ్యేవరకు నిద్రపోడు. ఒక్కమాటలో చెప్పాలంటే నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు మా లక్ష్మారెడ్డి. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని నియ్యతిగా పనిచేసే వారు ఎప్పుడైనా ఎక్కడైనా ముందుంటారు... అనేదానికి నిదర్శనమే మన లక్ష్మారెడ్డి.

**ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు బాస్...**



**ఆలేటి రమేష్, పీఏ టూ ఉప్పల్ ఎమ్మెల్యే**
**99487 98982**

## కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి

- నేడు జిల్లా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రారంవోత్సవానికి విచేస్తున్న మంత్రులు

**జయభేరి, మేడ్చల్ :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ్రేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మంగళవారం మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి లు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధిని మరిచిందని విమర్శించారు. శంకుస్థాపనకు పరిమితమైన కార్యాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అభివృద్ధి పనులు పూర్తి చేసిందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, డైరెక్టర్లు శంకర్, రేగురాజు, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- కమిషనర్ స్వామి నాయక్

**జయభేరి, మేడ్చల్ :**



పేదలకు స్వచ్ఛందంగా వైద్య పరీక్షలు చేస్తున్న లయన్స్ క్లబ్ గ్రేటర్ బంజారా వారి సేవలు అభినందనీయమని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ అన్నారు. సోమవారం లయన్స్ క్లబ్ గ్రేటర్ బంజారా, అపోలో ఫార్మాసి ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి బిసి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ స్వామి నాయక్ ప్రారంభించారు. వైద్యుల పర్యవేక్షణలో శిబిరంలో దాదాపు 250 మంది మున్సిపల్ కార్మికులు మరియు పేద ప్రజలకు కంటి పరీక్షలు, డయాబెటిస్, దంత పరీక్షలు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స తీసుకొని ఆరోగ్యాన్ని కపడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి, లయన్స్ క్లబ్ గ్రేటర్ బంజారా అధ్యక్షుడు సంతోష్ కుమార్, ప్రవీణ్ మత్రి, నాయకులు ఫిలిప్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు కలెక్టర్ హామీ




- ఆదుకోండంటూ నిర్వాసితుల వినతి పత్రం
- చరవాణి లో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానంటూ కలెక్టర్ ధీమా

**జయభేరి, గజ్వేల్ (సిద్ధిపేట) :**

చరవాణిలో జిల్లా కలెక్టర్ మనో చౌదరి మాట్లాడి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొండపోచమ్మ సాగర్ మామిడ్యాల భూ నిర్వాసితులు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన మాకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని బాధితులు కోరారు ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇప్పిచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ప్యాకేజీలు ఇల్లు ఇప్పిస్తున్నారని అన్నారు న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా రావలసిన ప్యాకేజీలు ప్రభుత్వ మన్నించాలని వేడుకున్నారు గ్రామం ఖాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము ఖాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని అన్నారు.

**చరవాణిలో జిల్లా కలెక్టర్ హామీ**

చరవాణిలో జిల్లా కలెక్టర్ ను కొండపోచమ్మ సాగర్ నీర్వాసితులు సంప్రదించగా ఆయన మాట్లాడుతూ మీకు రావాల్సిన న్యాయబద్ధమైన పరిహారం అందిస్తామని దానికోసం కొంత సమయం వేచి ఉండాలని ఆయన చెప్పారని తెలిపారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష విజయవంతంగా పూర్తి



**జయభేరి, మేడిపల్లి:**

శబరిమలై అయ్యప్ప ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్ష బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెందిన సింగిరెడ్డి రాజారెడ్డి, తిరుమల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో 41రోజులపాటు అయ్యప్ప స్వామి దీక్ష విజయవంతంగా పూర్తి చేసి, శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని బోడుప్పల్ భీంరెడ్డి నగర్ నుండి శబరిమల వరకు పాదయాత్ర చేసుకుంటూ అయ్యప్ప స్వామిని దర్శించుకుని స్వామి కరుణాకటాక్షాలు పొందారు.



## రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డా. ఏఎస్ రావునగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. రెడ్డి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ముత్యం రెడ్డి, సహా కోశాధికారి రాజిరెడ్డి తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.

## యువత ముందు నుండే సిద్ధంగా ఉండాలి



**జయభేరి, మేడిపల్లి:**

యువత ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చాక ప్రిపేర్ అవ్వడం కాకుండా ముందు నుండే సిద్ధం ఉండాలి అని రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని చెంగిచెర్ల శాంతివనం పార్కులో పోలీసు ఉద్యోగాలు సాధించిన సుమారు 30 మంది విద్యార్థులను,రన్నింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న సభ్యులను రాచకొండ రన్నర్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా రాచకొండ రన్నర్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం పోలీస్ నోటిఫికేషన్ లో ఏఆర్, సివిల్ ,టి ఎస్ ఎస్ పి లో సుమారు 100 మంది ఉద్యోగం సాధించారు. వీరు రానున్న రోజుల్లో ఎస్సై ఉద్యోగం సాధించే దిశగా కృషి చేయాలి దానికి రాచకొండ రన్నర్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మనము ఏదైతే సాధించాలి అనుకుంటామో దాన్ని పట్టుదలతో ఒక క్రమ పద్ధతిలో ప్రిపేర్ అయితే ఉద్యోగం తప్పక సాధించవచ్చు అని తెలిపారు. ఎలాంటి ఫీస్ లేకుండా ఫ్రీగా కోచింగ్ ఇస్తున్న రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్ కు ఉద్యోగం సాధించిన విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగార్జున రెడ్డి,కృష్ణయ్య, ఓయూ జేఏసీ నాయకులు కట్ట శేఖర్ , రాచకొండ రన్నర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**జయభేరి, మేడ్చల్ :**


మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూర్ గ్రామంలోని శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామ పురోహితులు వెంకటేశ్ శర్మ బృందం ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త కొండ మల్లారెడ్డి గురుస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తుల పూజలు, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లారెడ్డి గురుస్వామి అయ్యప్ప స్వామి పడి వెలిగించారు. పూజల్లో గురుస్వాములు మాదవచారి, మధుసుదన్, రాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములపై ఆలయ చైర్మన్ హల్ చల్

**జయభేరి, ఉప్పల్:**

ఉప్పల్ పిఎస్ పరిధి రామంతాపూర్ లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఉంటున్న అయ్యప్ప స్వాములపై, ఆదివారం రాత్రి మద్యం సేవించి ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి హల్చల్ చేసాడు. అయ్యప్ప స్వామి దీక్షలో వున్నా స్వాములపై దుర్భాషాలాడుతూ నేను ఛైర్మెన్ ని, నేను చెప్పినట్లు నడవాలని స్వాములను బెదిరించాడు. స్వాములందరు కలసి చైర్మన్ నరసింహారెడ్డి పై ఉప్పల్ పోలీసులకు పిర్యాదు చేసారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ ఇండస్ట్రియల్ సబ్ స్టేషన్ పరిదిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎంఆర్ 33 కేవీ ఫిడర్ మరమ్మతు పనుల కారణంగా ఉదయం 11:00 గం.ల నుండి సాయంత్రం 4:00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు. విద్యుత్ నిలిపివేత ప్రభావిత ప్రాంతాలైన సీఎంఆర్ కాలేజి, హెచ్ పి పెట్రోల్ బంక్, గంగా కావేరి సీడ్స్ కంపెనీ, సూతరిగుడా ఎస్.పి.ఎమ్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు.




## రైతులను ఆదుకోవడంలోనే సంతృప్తి

- పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి
- హార్టీ యూనివర్శిటీ వీసీ డాక్టర్ దండ రాజిరెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 25 :**

యూనివర్సిటీకి పరిశోధనలు వెన్నెముక అని, అందుకే రైతుల గ్రాస్ రూట్ లెవల్ సమస్యలపై శాస్త్రవేత్తలు విస్తృతంగా కృషి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా ములుగులోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ద్వైమాసిక సమావేశంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, అధికారులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రైతులను ఆదుకోవడంలోనే ఉత్తమ సంతృప్తి లభిస్తుందని అధికారులతో జరిగిన సమావేశంలో వీసీ తెలిపారు. విద్యార్థుల స్టార్టప్‌లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్లు ఉద్యానవన పంటలపై అధునాతన పరిశోధనలపై దృష్టి సారించాలి. ప్రభావవంతమైన ఫలితాల కోసం శాస్త్రవేత్తలు కూడా బృందంలో పనిచేయాలని సూచించినట్లు వీసీ డా. రాజి రెడ్డి తెలిపారు. సమావేశంలో యూనివర్సిటీ అధికారులు, అసోసియేట్ డెన్స్ పాల్గొన్నారు.

## బూత్ లను పర్శిలించిన ఐటిసెల్ కన్వీనర్



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 25 :**

గజ్వేల్ మండలంలోని ఆరు బూత్ లలో సభ్యత్వం నమోదుకై రిమ్మనగూడ, కొడకండ్ల, బూరుపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్య అతిథిగా ఐటీ సెల్ కన్వీనర్ ఏర్పుల వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ కోసం కష్టపడే ప్రతీ ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో గజ్వేల్ టౌన్ జనరల్ సెక్రెటరీ ఐల మహేందర్,గజ్వేల్ మండలం ఉపాధ్యక్షులు మరియు సభ్యత్వ శక్తికేంద్ర ఇన్చార్జ్ బారు అరవింద్ , సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## శివలింగము ఆకారంలో దీపోత్సవం



**జయభేరి, వర్గల్, నవంబర్ 25:**

వర్గల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాసము పురస్కరించుకొని దేవాలయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని 24వ రోజు అందరు దేవాలయంలో శివలింగము ఆకారంలో ఏర్పాటు చేసిన దీపాలను మహిళా భక్తులు వెలిగించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి నామస్మరణ చేస్తూ కార్తీక దీపాలను వెలిగించారు. అలాగే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు 83 జరుగగా నిత్య కళ్యాణం 11 జంటలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీమతి ఎస్ అన్నపూర్ణ సిబ్బంది సుధాకర్ నరేందర్ పాండు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎస్జిఎఫ్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

- విద్యార్థిని సన్మనిస్తున్న గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 25 :**

విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి తెలిపారు.ఉత్తరప్రదేశ్ లో డిసెంబర్ 10 నుంచి నిర్వహించే ఎస్టిఎఫ్ అండర్ 14 జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎస్టీ మెరిస్ విద్యార్థిని పి.హాసిని ఎంపిక కావడంతో గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి విద్యార్థి హాసిని ని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాసభలను జయప్రదం చేయండి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 25 :**

2024 డిసెంబర్ 12 తేదిలలో గజ్వేల్ పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో ఇంటింటి ప్రచారం ద్వార కరపత్రం పంపిణీ చేస్తూ కోరినారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కొరకు భూసేకరణ సందర్భంలోనే సిపిఎం పార్టీగా నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం భూ సేకరణ చేయాలని నిర్వాసితులను అన్ని విధాల ఆదుకునే విధంగా ప్యాకేజీలు పరిహారాలు సకాలంలో ఇవ్వాలని, నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న కాలనీలో గుడికి గుడి బడికి బడి ఇతర మౌలిక వసతులు, సౌకర్యాలు పూర్తయిన తర్వాతనే గ్రామాలు ఖాళీ చేపించాలని గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలు నిర్వహించామని ఆ సమయంలో కాల్పులు జరిగిన ఘటనలో సిపిఎం పార్టీ నాయకులు అరెస్టు అయి జైలు జీవితం గడిపినారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ నిర్వాసితుల సమస్యలపై దృష్టి సారించడం లేదని వెంటనే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని త్వరలో జరగబోయే మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు కార్మికుల, కర్షకుల, పేద ప్రజల పక్షాన నిరంతరం కృషి చేస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మహాసభలలో మీరు భాగస్వాములై మహాసభలను విజయవంతం చేయాలని కోరినారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వెంకటాచారి కాలనీవాసులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరిలో భూ కాబ్జాలు

- ఆర్డీవో శామ్ ప్రకాష్ ఆదేశాలు
- ఏమాత్రం లెక్క చెయ్యని తహసీల్దార్ సీతారాం
- మేడ్చల్ జిల్లా జూయింట్ కాలెక్టర్ విజయేందర్ రెడ్డి దృష్టి సర్దించేది ఎప్పుడు
- కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కాబ్జా లో మూడు అంతస్తుల భవన నిర్మాణం
- మల్కాజ్గిరి తహసీల్దార్ సహకారం తో ప్రభుత్వ స్థలం స్వాహా
- కోట్లు విలువ చేసే స్థలంలో భవనా నిర్మాణం వెనుక బిఆర్ఎస్ నేత హస్తం
- నేరేడ్‌మేట్ రెవిన్యూ కార్యాలయం కూత వేటు దూరంలో సర్వే నెంబర్ 278 ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న నిర్మాణాలే ఇందుకు సాక్ష్యం
- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సాక్షిగా ప్రభుత్వ స్థలం కాబ్జా ఆర్డీవో అధికారి కార్యాలయంకు ఆరు అడుగుల దూరంలో ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు



**జయభేరి, నవంబర్ 25:**




అధికారుల నిర్లక్ష్యంతో కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు మాయం మల్కాజ్గిరి మండల పరిధిలోని నేరేడ్ మేట్ మధుర నగర్ రోడ్డు నెంబర్ 6 సర్వే నెంబర్ 278లో 400 వందల గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమించి మూడు అంతస్తుల భావనం కడుతున్న బీహార్ ప్రాంతానికి చెందిన మహేష్ శేర్మా అనే వ్యక్తి.. మధురనగర్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సహంతో సర్వే నెంబర్ 278 లో గల ప్రభుత్వ స్థలంలో మహేష్ శర్మ నిర్మాణానికి శ్రీనివాస్ రెడ్డి సపోర్ట్. తనకు వున్నా పరిచయలతో అధికారులను మేనేజ్ చేస్తూ వారికి డబ్బులు ఆశ చూపించి 400 గజాల ప్రభుత్వ స్థలంలో మూడు అంతస్తుల భవనానికి శ్రీకారం.. మల్కాజ్గిరి తహసిల్దార్ క్యా హుషారే, ప్రభుత్వ స్థలం కాబ్జా అవుతుంది అన్ని స్థానిక ప్రజలు పిర్యాదు చేయడంతో చాలా సింపుల్ గా మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫైల్ ఫార్వర్డ్ చేస్తున్నానని తప్పించుకున్నాడు.
మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాస్ తమ హుండీకి నిధులు రాలేదంటూ నోటీసులు పంపాడు నోటీసులు పుచ్చుకున్న మహేష్ శేర్మ భక్తుడు టిఆర్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డి కలిసి వెళ్లి మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగంలో వున్నా హుండీ లో డబ్బులు వేసి శ్రీనివాసుడి ఆశీస్సులు పొందారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయంలో శ్రీవారి హుండీకి క్యూ కదుతున్న ప్రజలు.


# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- వేరువేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి హరీష్ రావు, మాజి ఎమ్మెల్యే నర్సారెడ్డి

**జయభేరి, వర్గల్, నవంబర్ 25 :**




వర్గల్ మండల కేంద్రంలో శ్రీ పూర్ణ పుష్కలాంబ సమేత శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఘనంగా సోమవారం వర్గల్ అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. శబరిమలను తలపించే విధంగా పచ్చని పూల పందిళ్లతో భారీగా మండపాని అలంకరించి అయ్యప్పతో పాటు గణపతి కుమారస్వామి విగ్రహాలను 18 మెట్ల పడిపూజను అశేష భక్తజన సందోహంలో అయ్యప్ప భజనలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సరెడ్డి**

శబరిమలను తలపించే విధంగా పచ్చని పూల పందిళ్లతో భారీగా మండపాని అలంకరించి అయ్యప్పతో పాటు గణపతి కుమారస్వామి విగ్రహాలను 18 మెట్ల పడిపూజను అశేష భక్తజన సందోహంలో అయ్యప్ప భజనలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు వారితో పాటుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ నియోజకవర్గ ప్రెసిడెంట్ నియామకం

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 25 :**

గజ్వేల్ నియోజకవర్గము సిద్దిపేట డిస్టిక్ నవంబర్ 25 సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ స్థానిక గజ్వేల్ నియోజకవర్గ ప్రెసిడెంట్ గా పాలే మహేందర్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గస్థాయి అన్ని కమిటీ సమన్వయం చేస్తు మానవ హక్కుల ప్రాధన్యత తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పాలే మహేందర్ మాట్లాడుతూ, నాకు అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మంగళపెలి హుస్సేన్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఆర్గనైజేషన్ సూచనలను పాటిస్తూ మానవ హక్కుల కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రామ్ చందర్, లక్ష్మచారి,గౌస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు,

# జోరు తగ్గని అక్రమ నిర్మాణాలు

- మొద్దు నిద్రలో అధికారులు
- అక్రమ నిర్మాణాల వద్ద అందిన కాడికి దండుకుంటున్న చైన్ మేన్లు

**జయభేరి, సిటీప్రతినిధి, నవంబర్ 25 :**

హయత్ నగర్ సర్కిల్ లోని మన్సురాబాద్ సహారా రోడ్ లో యదేచ్ఛగా కొనసాగుతున్న అనుమతి లేని సెల్లార్,అక్రమ నిర్మాణం.సదరు నిర్మాణదారుడు జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తులు అక్రమంగా యదేచ్ఛగా నిర్మిస్తున్నాడు. అలాగే నాగోల్ లోని మమతా నగర్ స్ట్రీట్ నెంబర్ 3 లో జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తులు నిర్మిస్తున్న మరో అక్రమ నిర్మాణదారుడు. ఈ బడ అక్రమ నిర్మాణాలకు స్వయంగా కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు సహకరిస్తున్నారని ఆరోపణలు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అంటున్నారు స్థానిక ప్రజలు. పై అధికారులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు అక్రమ నిర్మాణాల వద్ద భారీగా దండుకుంటున్నారని విమర్శిస్తున్న స్థానికులు.
ఒక మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించుకుంటుంటే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా హడావిడిగా వచ్చి జెసిపిలతో నేలమట్టం చేసే అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనబడవా అని, బడా బాబుల నిర్మాణాల జోలికి వెళ్ళరని, ఏమున్నా అధికారుల ప్రతాపం మొత్తం మామూలు పేదవాడి మీదనే చూపిస్తారని ఆగ్రహిస్తున్న స్థానిక ప్రజలు. అక్రమ నిర్మాణదారుల వద్ద కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు భారీగా దండుకొని వారికి బయట కలరు వేసుకొని లోపల పని చేసుకోండి అంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారంటూ గుసగుసలాడుతున్న ప్రజలు. ఇంత పెద్ద భారీ అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారికి, కమిషనర్ కు తెలిసే జరుగుతున్నాయా లేక తెలియక జరుగుతున్నాయా అనేది ప్రశ్నార్థకం..? ఇప్పటికైనా కిందిస్థాయి సిబ్బంది చైన్ మేన్లు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా, అనుమతి లేని అక్రమ నిర్మాణాలను గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మునిసిపల్ ఆదాయానికి భారీగా గండిపడకుండా కాపాడి అక్రమ నిర్మాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు.



## సన్నవడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 25 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. సోమవారం బెజుగామ గ్రామంలో స్థానిక రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో రైతులు వడ్లు ఎక్కువగా సాగు చేయడం జరిగిందని సన్న వడ్ల కొనుగోలు కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని ఆకాంక్షించారు అలాగే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో సన్నవడ్లకు 500 బోనస్ ప్రకటించడం వల్ల రైతులు సన్న వడ్లు సాగు చేయడం జరిగిందని వెంటనే గ్రామంలో ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.



## తాడికల్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం

**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం కేశవపట్నం మండలం తాడికల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు లేవని వడ్లు కొనుగోలు చేసిన 24 గంటల లోపే ధాన్యం డబ్బులు పడుతున్నాయని మంత్రి కి రైతులు వివరించారు. ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్ల కొనుగోలు కి క్వింటాలు కి 500 బోనస్ ఇస్తుందని మంత్రి తెలిపారు. తనకి బోనస్ డబ్బులు జమ అయ్యాయని మంత్రి కి రైతులు చూపించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రతిపక్షాలు కావాలని కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ డ్రామా లు చేశారని రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేవని తెలిపారు..

# వేయి మందితో పద్మశాలి వనభోజనం

✍ జయభేరి, కుత్బుల్లాపూర్, నవంబర్ 25 :

కుత్బుల్లాపూర్ లోని పద్మశాలి సంఘాల పునర్నిర్మాణంలో జిల్లా అధికారులు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సామాల వెంకటేష్, రాష్ట్ర కార్యాలయ సహాయ ప్రధాన కార్యదర్శి వడిచర్ల మారుతి, వనమల శంకర్ ఆధీనంలో దుండిగల్ గండి మైసమ్మ పద్మశాలి సంఘం ఏర్పాటుచేసి అధ్యక్షులుగా వీరబత్తిని నవీన్ కోశాధికారిగా కత్తుల నాగరాజు అధ్యక్షులుగా వీర బత్తిని నరేందర్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ పద్మశాలి అనే వారు, చాతుర్వర్ణా గ్రజులుగా కీర్తి ప్రతిష్టలుపొందిన గొప్ప వంశం అని నూటా ఒక్క గోత్రాలతో ఉన్న పద్మశాలిలో పద్మము అనగా ఉన్నతమైన మానవుని మేధస్సును ప్రతి బింభించే, సహస్రాదార పద్మము అని అర్థము, శైవుల ప్రకారము మానవుల నగ్నత్వానికి వస్త్రము దరింప జేయాలనీ, శివుడు మార్కండేయని యాగన్నినిర్వహించమని ఆ యాగము నుంచి భావన అనే ఋషి చేతిలో పద్మముతో ఉద్భ వించాడని, అతడు సూర్య భగవానుడి, కుమార్తె లయిన ప్రసన్న వతి, భద్రావతిలను వివాహము చేసుకొని, నూరున్నొక్క, కుమారులకు తండ్రి అయ్యాడని,ఆ కుమారులు పద్మము యొక్క నారతో వస్త్రాలను తయారు చేసి వృత్తిని ఎన్ను కొని పద్మశాలుల నూరున్నొక్క గోత్రాలకు గోత్ర పురుషులయ్యారని, చరిత్ర చెబుతుంది, మానవునికి వస్త్రము తన శరీరాన్ని కప్పుకోవడము గూర్చి ఆలోచించిన విధానము, వృత్తి గా నేత మన్నికతో ఆనాటి వస్త్రాలు, దేవతలను కూడా మెప్పించాయని ప్రతీత, అలాంటి పద్మశాలీల సంఘాలు అందరు కలిసి ఏర్పాటు చేసుకున్న ఈ వనభోజనాల కార్యక్రమాలు వనదుర్గమాత ఆలయం సన్నిధిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ముఖ్య అతిథిగా శాసనసభ్యులు. వివేకానంద గౌడ్. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి,పద్మశాలి వారిచే, ప్రమాణ స్వీకారము గుర్తింపు కార్డులు పిల్లలకు ఆటల పోటీలు బహుమతి ప్రదానం, కార్తీక మాస దీపాల కార్యక్రమము జరుపబడడం, ఈ వన భోజన సంతోషాలు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ సంఘాలు, దుండిగల్ గండి మైసమ్మ పరిసర ప్రాంతాల పద్మశాలి కుటుంబీకులు అందరు హాజరయ్యారు. ఈ పద్మశాలి వనభోజన కార్యక్రమం విజయవంతము, చేసినందుకు అధ్యక్షులు ధన్యవాదాలు తెలియజేసారు, దుండిగల్ గండి మైసమ్మ సంఘానికి నూతన భవనం నిమిత్తము, సర్కారు సహాయము చేయాలని, తెలంగాణ అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ మరియు ఉపాధ్యక్షుడు సామల వెంకటేష్ తెలిపారు, జిల్లాలలో, పద్మశాలి పరిస్థితులు పేదలు ఎందరో ఉన్నారు, సర్కారు కొద్దిల చొరవ తీసుకొని, పద్మశాలి ప్రజలను అభివృద్ధిలోకి తీసుకొని రావాలని కోరారు.






తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం - TRPS
(Regd. No.98/2023) అనుబంధ సంఘం
దుండిగల్ - గుండిమైసమ్మ మండలం, పద్మశాలి సంఘం
నియామక పత్రము
వల్లకాటి రాజ్ కుమార్
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా GHMC కార్యవర్గ నియామకం అధికారులు
ఫోన్ : 9966504096
ఫోన్ : 9491886045



## ట్రాక్టర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సోదా అనితా రామకృష్ణ

✍ జయభేరి, పరకాల నవంబర్ 25:

సోమవారం పరకాల మున్సిపాలిటీలో నూతన ట్రాక్టర్ డోజర్ ను ప్రారంభించిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ , వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి నివాళులార్పించిన డా. విజయచందర్ రెడ్డి



పరకాల నవంబర్ 25:

బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ తండ్రిగారైన గాజుల యదయ్యా అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్ , కుక్కల విజయ్, కసగాని రాజ్ కుమార్, మెంతుల సురేష్, శంతెన్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డి పరామర్శ



✍ జయభేరి, పరకాల నవంబర్ 25:

పరకాల మండలం పోచారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి గారి తల్లి పెండ్లి శాంతమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడంతో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మూల స్వయంభూవరంలో అన్న సమారాధనకి విశేష స్పందన



✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలంలో కలపాక పంచాయతీ మూల స్వయంభూవరంలో వెలిసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు స్వయంభు దేవాలయంలో నాలుగో సోమవారం కార్తీక మహోత్సవం లో భాగంగా భక్తులు,గ్రామ ప్రజలు సహాయ సహాకారంతో భారీ అన్న సమారాధన్ను ఏర్పాటు చేశారు. ఈ యొక్క అన్న సమారాధన కార్యక్రమంను గ్రామ పెద్దలు చేతులు మీదగా మొదలుపెట్టారు ఈ కార్యక్రమంకి చుట్టూ పక్కల ప్రజలు,శివ భక్తులు భారీగా తరలివచ్చి తీర్థ ప్రసాదాలు పుచ్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో కలపాక సర్పంచ్ బండా కనకారావు, ఎంపిటీసీ సప్ప సన్యాసిరావు, వెన్నెల పాలెం ఉపసర్పంచ్ వెన్నెల సన్యాసిరావు,ఆలయ ధర్మకర్తలు పోలవరపు శ్రీనాథ్ త్రినాథ్, నాగులపల్లి సత్యనారాయణ, కమిటీ సభ్యులు పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణంపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

✍ జయభేరి, పరవాడ:

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో కలపాక,గొల్లలపాలెం గ్రామాలలో పంచాయతీ పల్లె పండగలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేసినందుకు దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆది నుంచి ఈ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే పంచకర్ల దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే దాని పై చర్యలు తీసుకొనీ తమ సమస్య తీర్చునందుకు స్థానిక పంచాయతీ నాయుకులకి,ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి,కూటమి నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగిరెడ్డి చిన్నారావు,కూటమి నాయకులు సంతోష్, వాసు, రమణ, పవన్, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ క్లాసుల పేరుతో ఫీజుల దోపిడీ

■ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్

✍ జయభేరి, పరకాల, నవంబర్ 25:

ప్రైవేటు స్కూల్లలో స్పెషల్ క్లాస్ ల పేరుతో ఫీజుల దోపిడీ చేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు బోధిస్తున్నామనే పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే స్కూల్ ఫీజు పేరుతో వేల రూపాయలు వసూలు చేసిన ప్రైవేటు విద్యాసంస్థలు మళ్లీ దోచుకోవడం కోసం స్పెషల్ క్లాస్ ల పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారని. గతంలో చెల్లించిన ఫీజుకే తరగతులు నిర్వహించాలని స్పెషల్ క్లాసులు పేరుతో తరగతులు నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు స్కూళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రశాంత్ తెలియజేశారు.

## తేజస్ టెంట్ హౌస్ ప్రారంభించిన మందకృష్ణ మాదిగ



✍ జయభేరి, పరకాల, నవంబర్ 25:

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని గ్రెన్ మార్కెట్ ఎదురుగా ఎంఆర్ పిఎస్ నాయకులు ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబడే తేజస్ టెంట్ హౌస్ అండ్ డెకరేషన్స్ ను ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ మందకృష్ణ మాదిగ విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం జరిపారు. ఈ యొక్క కార్యక్రమానికి పరకాల బిజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖాళీప్రసాద్ రావు, పరకాల ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లా విద్యార్థిని అనుమానస్పద మృతి

✍ జయభేరి, హైదరాబాద్:

మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూసారం బాగ్ ఆఫీస్ లో పనిచేస్తున్న గిరిజన యువతి, లా విద్యార్థిని ఇస్లావత్ శ్రావ్య (20) అనుమాన స్పద స్థితిలో ఆఫీస్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించారంటూ పీఎస్ ముందు గిరిజన సంఘాల నేతలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ

✍ జయభేరి, కుత్బుల్లాపూర్ :



జగదీర్ గుట్ట చత్త సేకరణ డంపింగ్ యార్డ్ యార్డులో మౌలిక వసతులు, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి. ఐఎన్ టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ రాజకీయ నాయకుడు గూడ ఐలయ్య గౌడ్ జగదిరిగుట్ట జిహెచ్ఎంసి చెత్త సేకరణ కేంద్రం సందర్శించి, చెత్త సేకరణ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం ఐదు గంటలకు బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిరుపేద కార్మికులు ట్రాలీ వెంబడి ఉండి చెత్త సేకరిస్తారని, వారికి అల్పాహారం భోజనం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని చెప్పారు, చెత్త సేకరణ ఆటోకార్మికులు, డంపింగ్ లో పనిచేసే వారు మొత్తం దాదాపు నాలుగు వందల మంది వరకు ఉంటారని వీరికి ప్రభుత్వం జిహెచ్ఎంసి రామ్ కీ, అధికారులు క్యాంటీన్ ఏర్పాటుచేసి తాగునీరు మౌలిక వస్తువులు కల్పించాలని కోరారు.
జిహెచ్ఎంసి కమిషనర్ ఐదు రూపాయల భోజనం వసతి వసతికి చొరవ చూపాలని కోరారు, వీరి సమస్యలను కార్మిక నాయకుడు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హనుమంత రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిన ప్రజాపాలనలో కార్మికులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎం జనార్ధన్ చెత్త సేకరణ కార్మికులు దాసు కృష్ణ ఎల్లయ్య రాంకీ కార్మికులు తదితరులు పాల్గొని సమస్యలు వివరించారు.


# ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన

■ పరవాడ పోలీస్ శాఖ అధికారులు

✍ జయభేరి, పరవాడ:



పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫార్మ సిటీలో బస్ డ్రైవర్లకి,కార్ డ్రైవర్సకి ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కలిపిస్తూ పరవాడ పోలీస్ స్టేషన్ అధికారులు లారస్ లాబ్స్ యూనిట్ 3 లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీస్పీ సత్యనారాయణ,



సిఐ మల్లికార్జునరావులు పాల్గోని రోడ్డు నిబంధనలను విధిగా అందరూ పాటించాలని ప్రమాదాలను నివారంచాలని అతి వేగం చాలా ప్రమాదం అని కారు, బస్లో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ తప్పకుండా ధరించాలనీ వివరించారు. త్రి డ్రైవింగ్ వద్దని,డ్రింక్ అండ్ డ్రైవింగ్ లో పట్టుబడితే బారి జరిమానాలు ఉంటాయని తెలియజేసారు.ఈ అవగాహన కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు, బస్,కార్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

✍ జయభేరి, డిండి :



గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైన వని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ వారి సహకారంతో డిండి మండల కేంద్రంలో రఘురామ జనరల్ క్లినిక్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తో ప్రారంభించారు. వివిధ జబ్బులకు సంబంధించిన 300 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని తెలిపారు. డిండి మండలానికి చెందిన కీర్తిశేషులు రత్నమ్మ కీర్తిశేషులు జనార్దన్ రెడ్డి తూము వసుమతి ఆర్థిక సాయంతో మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ సెక్రటరీ సముద్రాల ప్రభాకర్,ఎంజేఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్, తిప్పర్తి రుక్మారెడ్డి, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, లకుమారపు మల్లయ్య డాక్టర్ రఘురాం నాయక్ డాక్టర్ సుధీర్ కుమార్, రఘునాయక్ నారాయణ సింగ్, హరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో రిత్వికులకు వస్త్రదానం

■ పరవాడ మాజీ సర్పంచ్ చుక్కా

**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడలో కార్తీక మాసం సంధర్భంగా పరవాడ శివాలయంలో పౌరోహిత్యం చేస్తున్న రిత్వికులకు వారి యొక్క గౌరవద్దాం పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు దంపతులు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చుక్కా మాట్లాడుతూ ఈ కార్తీకమాసం అంతయు ఎల్లవేళలా శివయ్య నామస్మరణం శివాయలయంలో వినిపించే విధంగా చేస్తూ వారి వాక్య మంత్రలతో ఆలయంకు వచ్చే భక్తులపై శివయ్య దీవెనలు ఎప్పుడు వుండేటట్టు భక్త మార్గం చూపుతున్న పూజా కార్యక్రమాలకి గుర్తుగా ఆలయ పురోహితులను ఈ విధంగా సత్కారం చేసుకొంటున్నని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలన్న తలంపుతో వడ్త్య రమేష్ నాయక్ స్నాక్స్ అందించారు పదవ తరగతి విద్యనబ్యసిస్తున్న విద్యార్థులు సాయంకాలం ట్యూషన్లో నేటి నుండి పదవ తరగతి పరీక్ష వరకు ప్రతి రోజు సాయంత్రం అల్పాహారం అందిస్తారని తెలిపారు. విద్యార్థులు రీలిఫ్ గా ఉండేందుకు, చదువుపైన శ్రద్ధ పెట్టి చదవేందుకు తోడ్పాటు నందించెందుకు స్నాక్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్,ఇదంపల్లి ప్రధానోపాధ్యాయులు నాళ్ళ గోవర్ధన్, అల్పాహారం ఇన్చార్జి రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొర్ర లోక్య నాయక్, బక్కయ్య, పెద్దన్న, పండరినాథ్,శ్రీపతిరావు,కళ్యాణి, శోభారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోఎస్ సర్వసభ్య సమావేశం

■ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక



**జయభేరి, దేవరకొండ :**

యూనిట్ తెలంగాణ నాన్ గెజిట్ ఆఫీసర్స్ యూనియన్ సర్వే సభ్య సమావేశం సోమవారం పట్టణంలో జరిగింది. ఈ సమావేశంలో నాన్ గెజిటెడ్ యూనియన్ బదిలీపై వెళ్లిన కార్యవర్గ సభ్యుల స్థానంలో నూతన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.. ఎన్నికల్లో అధ్యక్షుడుగా నాన్ గెజిటెడ్ యూనియన్ జిల్లాను యూనియన్ పరంగా పటిష్టం చేయడం కోసం తాలూకా లెవల్లో కార్యవర్గం పటిష్టంగా ఉండవలసిన అవసరం ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో మన హక్కుల కోసము పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. టీఎన్జీవో ఎస్ నూతన భవన నిర్మాణం గురించి స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నిర్మాణానికి పూర్తి బాధ్యత వహిస్తానమని తెలుపటం సంతోషకరమన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనిట్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ దశరథ, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కత్తుల మనోజ్ ప్రదీప్, అప్కారీ ఫోరమ్ అధ్యక్షుడు కిరణ్, టిఎన్జీవోస్ నల్గొండ టౌన్ కోశఖాధికారి దుర్గయ్య, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రుణ దేవి, సత్యనార్యణ, మిర్యాలగూడ వెటర్నరీ ఫోరమ్ అధ్యక్షుడు అజ్జిముద్దీన్, జానీ పాషా, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతా

■ మర్కుక్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య



**జయభేరి, మర్కుక్, నవంబర్ 25 :**

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బిసి సెల్ అధ్యక్షుడు సిద్ధిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు నరిగే కరుణాకర్ నరిగే కనకయ్య నరిగే మల్లేశం మహేష్ వున్నారు.



# కేటీఆర్ స్థానాన్ని కవిత రీ ప్లేస్ చేస్తారా...

లిట్మస్ టెస్ట్ లో ఫెయిలా...

**హైదరాబాద్, నవంబర్ 25:**


బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. అటు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూనే ఇటు ప్రజాక్షేత్రంలోనూ అడుగు పెట్టారు. ఇటీవల అదానీ కేసు విషయంలో కవిత కేంద్రంపై విమర్శలు కురిపించిన సంగతి తెలిసిందే. ఆ తరవాత గురుకులలో ఫుడ్ పాయిజన్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని పరామర్శించి కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు కురిపించారు. దీంతో కవితక్క ఈజ్ బ్యాక్ అని ఆ పార్టీ నేతలు, జాగృతి తమ్ముళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. అయితే కవిత రీఎంట్రీ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెంచినా అన్న కేటీఆర్ కు మాత్రం పోటు తప్పదనే వార్తలు గుప్పుమంటున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కవిత జైలులోనే ఉన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పడి నెల తిరగకముందే ఆయన విమర్శలు చేయడం పార్టీకి నెగిటివిటీని తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకంలో బొక్కలు వెతకడం..



ఏ పని ముందేసుకున్నా ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడంతో కేటీఆర్ పై ప్రజలకే కాకుండా సొంతపార్టీ నేతలకు సైతం విసుగు వచ్చిందట.కేవలం సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల కారణంగానే తాము ఓడిపోయామని ఆయన చెప్పడంతో పాటూ ఇప్పుడు కేవలం సోషల్ మీడియానే నమ్ముకుని రాజకీయాలు చేయడం ఆ పార్టీ నేతలకు సైతం నచ్చడంలేదట. ఇక లోక్ సభ ఎన్నికల సమయంలో ఉద్యమ పార్టీకి ఘోరపరాభవం కలగటానికి కూడా ఆయనే కారణమని విమర్శలు వచ్చాయి. కేటీఆర్ కు అర్బన్ కు రూరల్ కు తేడా తెలియదని బీఆర్ఎస్ సోషల్ మీడియా బహిరంగంగా కామెంట్లు చేసింది. కేటీఆర్ హైదరాబాద్ లో ఇచ్చిన స్పీచ్ నే ఆదిలాబాద్ లో ఇచ్చి విమర్శలపాలయ్యారు.

లోక్ సభ ఎన్నికల్లో ఘోరపరాభవం తరవాత కూడా ఆయన తీరుమారలేదు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆ తీరుగానే వ్యవహరిస్తున్నారు.

దీని ఫలితంగా పార్టీకి చాలా మంది సీనియర్లు దూరం అయ్యారు. జిల్లాలు, గ్రామస్థాయిలోనూ బీఆర్ఎస్ చాలా మంది కార్యకర్తలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను కాకుండా కవితను ముందుంచి రాజకీయాలు చేయాలని భావిస్తున్నారట. ఈ నేపథ్యంలోనే జైలుకు వెళ్లొచ్చిన గ్యాప్ లో కేసీఆర్ కూతురుకు రాజకీయ పాఠాలు భోదిస్తున్నారని అప్పట్లో వార్తలు వినిపించాయి.అంతే కాకుండా కవితను మందుంచి రాజకీయాలు చేసేందుకు త్వరలోనే పార్టీలో కీలక పదవి అప్పగించబోతున్నట్టు ప్రచారం జరగుతోంది. గతంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా గుండు సుధారాణి వ్యవహించిన సంగతి తెలిసిందే. ఆమె పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. చాలా కాలం నుండి బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలి స్థానం ఖాళీగానే ఉంది. ఇప్పుడు ఆ స్థానంలో కవితను నియమించబోతున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే కవిత పార్టీలో మరింత కీలకంగా మారే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇప్పటికే కేటీఆర్ పై పార్టీలో వ్యతిరేకత నెలకొనగా కవిత జాగ్రత్తగా వ్యవహరిస్తే కేసీఆర్ తరవాత తానే కీలకంగా మారే అవకాశాలు సైతం ఉన్నాయి.




# లోకల్ టూ గ్లోబల్ అంటున్న విశాఖ కుర్రాళ్లు...

**విశాఖపట్టణం, నవంబర్ 25:**

విశాఖకు చెందిన తారమండల్ టెక్నాలజీస్ స్పెస్ టెక్ రంగంలో ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తుందని ఫోర్బ్స్ ఇండియా గుర్తించింది. తాజాగా రిలీజ్ చేసిన డి గ్లోబలిస్ట్ లిస్టులో టాప్ 200 స్టార్టప్ జాబితాలో తారమండల్ టెక్నాలజీస్‌కు చోటు కల్పించింది. గ్లోబల్ బిజినెస్ పొటెన్షియల్, ఇన్నోవేషన్, విస్తరణ ప్రణాళికలను గుర్తించి జాబితాలో చోటు కల్పించింది. ఫోర్బ్స్ ఇండియా ఎలైట్ గ్లోబలిస్ట్ జాబితాలో చోటు అంత సామాన్యంగా దక్కదు. కొన్ని వేల స్టార్టప్‌లు తమ ప్రణాళక్ని ఆశయాలను.. స్టార్టప్ పురోగతిని వివరిస్తూ నామినేషన్లు పంపిస్తారు. అందులోనుంచి కొన్నింటిని ఎంపిక చేస్తారు. అలా ఫోర్బ్స్ కు వచ్చిన కొన్ని వేల నామినేషన్ల నుంచి తారమండల్ టెక్నాలజీస్ ఎంపిక అయింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఫోర్బ్స్ డి గ్లోబలిస్ట్ జాబితాలో చోటు దక్కించుకున్న స్టార్టప్ తారమడంల్ టెక్నాలజీస్ ఒక్కటే. అంతే కాదు మొత్తం జాబితాలో స్పేస్ టెక్నాలజీ, శాటిలైట్ టెక్నాలజీ రంగంలో పని చేస్తున్న ఏకైక స్టార్టప్ కూడా తారమండల్ టెక్నాలసీస్‌నే. ఈ నామిషన్ల పరిశీలనకు ఫోర్బ్స్ ఇండియా విభిన్న రంగాల ప్రముఖులతో ఓ కమిటీని నియమిస్తుంది. వారు ఈ స్టార్టప్‌లు ఆయా రంగాల్లో చేస్తున్న కృషిని ఎసెస్ చేస్తారు.

తారమండల్ బృందం చేస్తున్న కృషిని ఫోర్బ్స్ ఇండియా ప్రశంసించింది. భవిష్యత్‌లో ప్రపంచ స్పేస్ టెక్నాలజీ రంగంలో తమదైన ముద్ర వేస్తారని అంచనా వేసింది.ఫోర్బ్స్ ఇండియా జాబితాలో చోటు దక్కించుకోవడం.. తమకు గౌరవం కల్పించడంతో పాటు మరింత గౌరవం పెంచిందని తారమండల్ టెక్నాలజీస్‌కు చెందిన వినీల్ జడ్సన్ అంటున్నారు. తమ స్టార్టప్ సస్టెయినబుల్ శాటిలైట్ టెక్నాలజీ మీద పని చేస్తోంది.. నెట్ జీరో ఆర్బిట్స్ టార్గెట్ సాధించాలనుకుంటున్నామని చెబుతున్నారు. స్పేస్ డెబ్రిస్‌ను తొలగించే మిషన్‌లో తాము మెరుగైన పాత్ర పోషిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్పెస్ మిషన్స్ లో భవిష్యత్ కు ఉపయోగడే ఎన్నో రకాల సొల్యూషన్స్‌ను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వినీల్ జడ్సన్ అంటున్నారు. ఇది తమ కంపెనీకి ఓ మైల్ స్టోన్ మాత్రమే కాదని ఆంధ్రప్రదేశ్‌కు కూడా గర్వకారణం అన్నారు. మేక్ ఇన్ వైజాగ్ ఫర్ ది వరల్డ్ అనేలా తమ స్టార్టప్ ఉంటుందన్నారు. ఫోర్బ్స్ ఇచ్చిన గుర్తింపుతో మరింత ఆత్మవిశ్వాసంతో ముందు ముందు మరిన్ని అంతర్జాతీయ కంపెనీలతో కొలాబరేట్ అయ్యేందుకుప్రయత్నాలు చేస్తున్నారు. స్పేస్ టెక్నాలజీస్‌కు ఆంధ్రప్రదేశ్‌ను ఓ హబ్‌గా చేయాలని అనుకుంటున్నామని.. విశాఖ కేంద్రం నుంచే గ్లోబల్ల టాలెంట్‌ను ఇన్వెస్ట్‌మెంట్‌ను ఆకర్షిస్తామని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.తారమండల్ టెక్నాలజీస్‌కు ఫోర్బ్స్ గుర్తింపు రావడం భారత టెక్నాలజిల్, ఇండస్ట్రియల్ ల్యాండ్ స్కేప్ ఏపీ ప్రజెన్స్‌ను మరింత పెంచుతుందని వినీల్ చెబుతున్నారు. ప్రస్తుత గుర్తింపుతో తారమండల్ టెక్నాలజీస్ కు అంతర్జాతీయ గుర్తింపు వచ్చినట్లే. తారమండల్ టెక్నాలజీస్‌ను ఆంధ్రా యూనివర్శిటీ విద్యార్థులు 2023లోనే ప్రారంభించారు. వినీల్ జడ్సన్ సీఈవో, ఫౌండర్ గా వ్యవహరిస్తున్నారు. డాక్టర్ రాజేష్, రామరాజ్యలక్ష్మి, గౌతం, నీలకంటేశ్వరరెడ్డి టీమ్‌గా మారి.. స్పేస్ టెక్నాలజీతో పని చేస్తున్నారు. ఏయూ యూనివర్శిటీ ప్రొఫెసర్ మల్లిఖార్జున రావు మెంటార్ గా ఉంటున్నారు. శాటిలైట్ టెక్నాలజీలో అత్యున్నత సాంకేతికతను అభివృద్ధి చేసే విషయంలోతమకు హద్దులు ఉండవని ఈ టీం నమ్మకంతో ఉంది.




# అందరికి మంచి పేరు తెచ్చేలా..

నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ముఖ్య పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'వికటకవి'. ప్రదీప్ మద్దాలి దర్శకుడు. రామ్ తాళ్లూరి నిర్మాత. ఈ నెల 28న జీ5లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. 'ఇదొక అద్భుతమైన వెబ్‌సిరీస్. కంటెంట్ చూసి నిర్మాతగా గర్వపడుతున్నా. దర్శకుడు ప్రదీప్ పెద్ద స్థాయికి వెళ్తాడు. పనిచేసిన అందరికీ మంచి పేరు తెచ్చే సిరీస్ ఇది' అని నిర్మాత రామ్ తాళ్లూరి అన్నారు. ఇది చాలా పెద్ద స్పాన్ ఉన్న కంటెంట్ అనీ, అద్భుతమైన టీమ్ సెట్టవ్వడం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చిందనీ దర్శకుడు చెప్పారు. ఇంకా నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్, బీవీఎస్ రవి, జీ5 కంటెంట్ హెడ్ సాయితేజ్, జీ5 బిజినెస్ హెడ్ అనురాధ గూడూరు, సంగీత దర్శకుడు అజయ్ అరసాడ, కెమెరామేన్ షోయబ్ కూడా మాట్లాడారు.



# బాధ నుంచి బయటపడేందుకే!

'కొన్నింటిని పట్టించుకోకూడదు అనుకుంటాం. పట్టించుకోకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాం. కానీ అది సాధ్యమయ్యే పనికాదు. అంతటి మానసిక ధృఢత్వం వందలో ఒక్కరికుంటుంది. నాకైతే లేదు..' అంటూ తన బలహీనతను బహిర్గతం చేసింది బాలీవుడ్ భామ అనన్య పాండే. కెరీర్ ప్రారంభంలో తాను ఎదుర్కొన్న బాధల గురించి ప్రస్తావిస్తూ ఆమె పై విధంగా స్పందించింది. ' 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' నా ఫస్ట్ సినిమా. ఆ సినిమా టైమ్‌లో నాపై ఏవేవో వార్తలు వస్తుండేవి. వాటిలో ఒకటి మాత్రం నన్ను చాలా బాధించింది. ఎవరో ఓ వ్యక్తి ఇన్‌స్టాలో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసుకుని, తను నా క్లాస్‌మెట్ అయినట్టు పోస్టులు పెట్టేవాడు. నా ఇంటర్వ్యూలలో నా కాలేజ్, స్కూల్ విషయాల గురించి నేను అన్నీ అబద్ధాలు చెబుతున్నానని ఇన్‌స్టాలో కామెంట్లు చేసేవాడు. వాటిని జనం పట్టించుకోరులే అనుకున్నా. కానీ అవే బాగా ట్రోల్ అయ్యాయి. అవి నన్నెంతో బాధించాయి. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా చేశాయి. నేను మానసికంగా అంత బలమైన వ్యక్తిని కాదు. అందుకే.. ఈ బాధ నుంచి బయట పడేందుకు థెరపీ తీసుకోవాల్సొచ్చింది.' అంటూ గుర్తుచేసుకుంది అనన్య పాండే.



# చంపేశావ్..


## పుష్ప 2 ది రూల్ కిస్సిక్ సాంగ్‌లో శ్రీలీల డ్యాన్స్‌పై సమంత

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ సుకుమార్ కాంబోలో వచ్చిన చిత్రం పుష్ప ది రైజ్. ఈ చిత్రంలో సమంతఅల్లు అర్జున్‌పై వచ్చే ఊ అంటావా సాంగ్‌కు ఏ రేంజ్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేసిందో తెలిసిందే. ఈ ఫ్రాంఛైజీలో అదే ట్రెండ్‌ను క్రియేట్ చేసేందుకు వస్తోంది పుష్ప 2 ది రూల్. సీక్వెల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో అల్లు అర్జున్, శ్రీలీలపై వచ్చే స్పెషల్ నంబర్ కిస్సిక్ లిరికల్ సాంగ్‌ను లాంచ్ చేశారు. కాగా ఈ పాటపై సమంత సోషల్ మీడియాతో తన స్పందన తెలియజేసింది. ఈ పాటలో శ్రీలీల తన డ్యాన్స్‌తో స్టేజ్‌పై సెగలు పుట్టించింది. మూడు ఫైర్ ఎమోజీలు పెడుతూ.. చంపేశావ్.. అని కామెంట్ చేసింది. అంతేకాదు సైలెంట్‌గా ఉండండి.. పుష్ప 2 కోసం వెయిట్ చేయండి.. అని క్యాప్షన్ ఇచ్చింది. కేవలం 18 గంటల్లోనే 25 మిలియన్లకుపైగా వ్యూస్ రాబట్టింది. కిస్సిక్ సాంగ్ 24 గంటల్లోపే ఈ అరుదైన రికార్డు నెలకొల్పిన దక్షిణాది పాటగా నిలిచి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంపోజిషన్‌లో వచ్చే ఈ పాటను చంద్రబోస్ రాయగా.. సింగర్ Sublahshini పాడింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్ట్‌కు అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# ఊహకందని అద్భుతాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 12వందల కోట్ల రూపాయల వసూళ్లను సాధించి, ప్రభాస్ కెరీర్‌లో 'బాహుబలి ఫ్రాంచైజీ' తర్వాతి స్థానాన్ని దక్కించుకుంది 'కల్కి 2898ఏడీ'. ప్రస్తుతం ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన అప్‌డేట్ కోసం దేశవ్యాప్త ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ చిత్ర నిర్మాతలైన స్వప్న దత్, ప్రియాంక దత్ 'కల్కి 2' గురించి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మాట్లాడారు. 'ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. కాకపోతే రెగ్యులర్ షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేయాలి అనేదానిపై క్లారిటీ లేదు. త్వరలోనే అన్ని విషయాలూ వెల్లడిస్తాం. నిజానికి 'కల్కి 2898ఏడీ'తో పాటే 'కల్కి 2' షూటింగ్ కూడా కొంతమేర జరిగింది. దాదాపుగా 35శాతం షూటింగ్ కంప్లీట్ అయ్యిందని చెప్పొచ్చు. స్క్రిప్ట్‌లో ఏవన్నా బెటర్‌మెంట్స్ జరిగితే తప్ప దాన్ని మార్చేదేం లేదు. ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్ర పోషించిన దీపికా పదుకొణే.. పార్ట్ 2లో కూడా కొన్ని సన్నివేశాల్లో అమ్మగా కనిపిస్తారు. అమితాబ్, ప్రభాస్ పాత్రలు ఫస్ట్‌పార్ట్‌ని మించి ఉంటాయి. ఇంకా ఊహకందని ఎన్నో అద్భుతాలు పార్ట్ 2లో చూస్తారు.' అంటూ చెప్పుకొచ్చారు స్వప్న దత్, ప్రియాంక దత్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com